# BASIC BIBLE COURSE

**by Ira Y. Rice Jr**

# సత్యవాక్యమును సరిగ విభజించుట

Rightly Dividing the Word of Truth

## 1వ పాఠము

**పరిచయము: అపొస్తులుడైన పౌలు తిమోతియను యౌవన బోధకునికి ఇట్లు చెప్పాడు : దేవుని యెదుట యోగ్యునిగాను. సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను, నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము" (2 తిమోతి 2:15). సత్యవాక్యమనగా దేవుని వాక్యమైన బైబిలు (యోహాను 17:17). సరిగ విభజించిన యెడల ఈ వాక్యము భువినుండి దివికి మార్గమును సూచించును. సరిగా విభజించకపోయిన యెడల ఈ సత్యవాక్యము అసత్యవాక్యముగా మార్చబడును. మనము సిగ్గుపడనక్కరలేని పనివారిగ యుండాలంటే ఈ సత్యవాక్యమును సరిగ విభజించులాగున శ్రదతో ఆశ్రయింతము.**

**1. బైబిలు దేవుని గొప్ప గ్రంధాలయమై యున్నది.**

**A.** బైబిలులో మొత్తం 66 పుస్తకములున్నవి

**B.** బైబిలులోని మొదటి ముఖ్యవిభాగము పాతనిబంధన

1. పాతనిబంధన మొత్తము 39 పుస్తకములున్నవి

2. పాతనిబంధనలో రెండు ప్రత్యేక యుగముల కాలమైయున్నది

**A.** ఆదికాండము 1:1 నుండి నిర్గమకాండము 20వ అధ్యాయము వరకు దేవుడు పితరులతో వ్యక్తిగతముగాను, కుటుంబపరముగాను సంప్రదించెను.

**B.** నిర్గమకాండము 20వ అధ్యాయము నుండి మలాకీ వరకు (నిజానికి అపొ.కా. 2వ అధ్యాయము వరకు) దేవుడు యూదులతో ఒక జనాంగముగా సంప్రదించెను.

3. పాతనిబంధన వ్రాయుటకు 32 మంది ఆత్మావేశ లేఖకులు ఉపక్రమించిరి.

**A.** కొందరు బైబిలు పండితులు యోబుగ్రంధము అన్నిటికంటే పాతదని, మరికొందరు మోషే వ్రాసినవి పాతవని చెప్పుదురు.

**B.** ఏది ఏలాగయినను పాతనింబధనను వ్రాయుటకు 1100 సం॥లు పట్టినవి.

**C.** పాతనిబంధనలోని ఆఖరి పుస్తకము క్రీస్తు పూర్వము 400 సం॥లు ముందు



సంపూర్తి చేయబడినది.

**C.** బైబిలులోని రెండవ ముఖ్యవిభాగము క్రొత్తనిబంధన

1. క్రొత్తనిబంధనలో మొత్తము 27 పుస్తకములున్నవి.

2. క్రొత్తనిబంధనలోని మొదటి నాలుగు పుస్తకములు, మరియు అపొ.కార్యములు రెండవ అధ్యాయము వరకును కూడ యూదుల యుగము నుండి క్రొస్తయుగమునకు గల మధ్యస్థకాలమును తెలియపర్చుచున్నవి.

**A.** ఈ పుస్తకాల్లో క్రైస్తవ విశ్వాసము యొక్క ప్రాథమిక సూత్రములు విపులముగా చెప్పబడినవి.

**B.** అయితే, అపొ.కా. 2వ అధ్యాయము వరకుగాని అవి అమలులోనికి రాలేదు.

3. అపొ.కా. 2వ అధ్యాయము నుండి క్రైస్తవ యుగము అమలులోనికి వచ్చెను.

4. ఎనిమిది లేఖకులు పరిశుద్ధాత్మావేశము కలిగి క్రొత్తనిబంధనను లిఖించిరి.

**A.** ఈ పనిచేయుటకు 40 నుండి 60 సంవత్సరముల కాలము పట్టినది.

2. పాతనిబంధన సరిగ్గా 5 విభాగములగ చేయబడినది :

1. దానిలో ఐదు పుసతకములున్నవి :

**A.** ఆదికాండము **B.** నిర్గమకాండము **C.** లేవీకాండము

**D.** సంఖ్యాకాండము **E.** ద్వితీయోపదేశకాండము

2. ఆదికాండము 1:1 నుండి నిర్గమ 20వరకు దేవుడు తన చిత్తమును ఆయా వ్యక్తులకును కుటుంబములకును బయలు పరచెను.

**A.** కుటుంబ యజమానులైన పురుషులు, పితరులని పిలువబడేవారు. వారు ఆ కుటుంబ యాజకులుగా కూడ వర్తించేవారు.

**B.** ఈ పితరుల యుగము ఇంచుమించు 2500 సం॥లు కాలముండెను. దేవుడు ఈ కాలమందు సాధారణ మతపద్ధతి నేమీ ఇయ్యలేదు.

3. నిర్గమకాండము 20వ అధ్యాయములో అరేబియాలో సీనాయికొండ దగ్గరనుండి మిగతాపాతనిబంధన అంతయును ఇశ్రాయేలీయులకు లేక యూదులకు ఇయ్యబడెను.

**A)** పాతనిబంధనలోని రెండవ విభాగము ముఖ్యముగా చరిత్ర

1. దానిలో 12 పుస్తకములున్నవి.

1) యెహోషువా 2) న్యాయాధిపతులు 3) రూతు

4) 1 సమూయేలు 5) 2సమూయేలు 6) 1రాజులు

7) 2 రాజులు 8) 1 దినవృత్తాంతములు

9) 2 దినవృత్తాంతములు 10) ఎజ్రా

11) నెహెమ్యా 12) ఎస్తేరు

2. చరిత్రలో ఈ భాగమంతయు కాలానుగుణంగా లిఖించబడి సంకలనం చేయబడెను.

3. ఇశ్రాయేలీయులు కానానులో ప్రవేశించిన నాటి నుండి క్రీస్తు పూర్వము 400 సం॥ల వరకుదేవుడు యూదా జనాంగముతో సంప్రదించిన కాలము యొక్క చరిత్ర యిది.

B) పాతనిబంధనలోని మూడవ విభాగము సాహిత్యము లేక పద్యకావ్యము.

1. దానిలో 5 పుస్తకములున్నవి.

A) యోబు B) కీర్తనలు C) సామెతలు D) ప్రసంగి
E) పరమగీతము

2. మిగతా విభాగములవలె కొంత చట్టము, కొంత చరిత్ర, కొంత ప్రవచనము కూడ ఈ పుస్తకాల్లో అక్కడక్కడ కనిపించును.

3. అయితే ముఖ్యముగా ఆపుస్తకములలో పద్యకావ్యములు లేక సాహిత్యమున కబడును

A) వాటిలో అందమైనవి మనోహరభావములను వ్యక్తపరుచునవి.

B) వాటిలో నిత్య సత్యమున్నది.

C) పాతనిబంధనతోని నాలుగవ విభాగము పెద్ద ప్రవక్తలు

1. దానిలో 5 పుస్తకములున్నవి

A) యెషయా B) యిర్మీయా C) విలాపవాక్యములు
D) యెహెజ్కేలు E) దానియేలు

బైబిలు పండితులు ఈ విభాగాన్ని సాధారణంగా పెద్ద ప్రవక్తలని పిలుస్తారు.

A) వీటిలోని ప్రవచనాలు మిగతా వాటికంటె ముఖ్యమైనవనికాదు.

B) గాని మిగతా వాటికంటె ఆ లేఖన భాగములు మరింత విపులముగా యున్నందున.

పాతనిబంధనలోని 5వ విభాగము చిన్న ప్రవక్తలు

దానిలో 12 పుస్తకములున్నవి.

**1)** హోషేయ **2)** యోవేలు **3)** ఆమోసు **4)** ఓబద్యా
**5)** యోనా **6)** మీకా **7)** నహూము **8)** హలక్కూకు
**9)** జెఫన్యా **10)** హగ్గయి **11)** జెకర్యా **12)** మలాకీ

2. ఈ పుస్తకములు సైజులో చిన్నవి. పరిమితము చేయబడినవే గాని, అవి ప్రాముఖ్యము కాదనుటకు మాత్రముకాదు. అందువలన చిన్న ప్రవక్తలని పిలువబడినది. అట్లే క్రొత్తనిబంధనలో కూడ 5 ముఖ్యవిభాగములున్నవి.

A) క్రొత్తనిబంధనలోని మొదటి విభాగము సువార్తలు, జీవితచరిత్ర

**1.** దానిలో ఒకే ఒక పుస్తకము, అపొస్తలుల కార్యములు అనునదియున్నది
**2.** అపొస్తలులు అందరు చేసిన అని కార్యములు ఇందులో యున్నావనికాదు
**3.** గాని కొందరు అపొస్తలులు చేసిన కొన్ని కార్యములు ఇందులో యున్నవి.

A) అపొ.కా. మొదటి 12 ఆధ్యాయములోల పేతురు ముఖ్యముగా మనకు కనబడును.

B) 13వ అధ్యాయము నుండి 28వ ఆధ్యాయము వరకు ముఖ్యముగా పౌలు



చుట్టూయున్న చరిత్ర కనబడును.

C) క్రొత్తనిబంధనలోని మూడవ విభాగము ప్రత్యేక ఉత్తరములు లేక పత్రికలు

1) దానిలో 14 పుస్తకములున్నవి.

1) రోమీయులకు 2) 1 కోరింథీయులకు 3) 2 కోరింథీయులకు
4) గలతీయులకు 5) ఎఫెసీయులకు 6) ఫిలిప్పీయులకు
7) కొలస్సయులకు 8) 1 థెస్సలోనీకయులకు 9) 2 థెస్సలోనీకయులకు
10) 1 తిమోతి 11) 2 తిమోతి 12) తీతుకు
13) ఫిలెమోనుకు 14) హెబ్రీయులకు

2. అపొస్తలుడైన పౌలు ఈ పత్రికలన్నిటిని వ్రాసెను

A) కొందరు అనేక పండితులు హెబ్రీ పత్రిక అతనిచే వ్రాయబడలేదని శంకింతురు

B) అయితే అనేక పండితులు అపొ.పౌలు మాత్రమే దానిని వ్రాసెనని నమ్ముదురు

3. క్రైస్తవులు సంఘములో తమ జీవితమునెట్లు గడపాలో తెలియజేయుటకు ఈ 14 పుస్తకములు వ్రాయబడెను.

D) క్రొత్తనిబంధనలో 4వ విభాగము సాధారణ పత్రికలు లేక ఉత్తరములు

1) దీనిలో 7 పుస్తకములున్నవి.

1) యాకోబు 2) 1 పేతురు 3) 2 పేతురు 4) 1 యోహాను
5) 2 యోహాను 6) 3 యోహాను 7) యూదా

2. ఈ పత్రికలు ఎవరు వ్రాసారో వారి పేరుతో యివి పిలువబడుచున్నవి.

3. ఈ పత్రికలు కూడ క్రైస్తవులకీయబడిన హెచ్చరికలతో కూడియున్నది

E) క్రొత్తనిబంధనలో ఆఖరి విభాగము ప్రవచనము

1. దానిలో ఒకే ఒక పుస్తకము, ప్రకటన గ్రంథము ఉన్నది

2. దానిని పద్మాసుద్వీపములో అపొ.యోహాను వ్రాసెను

3. ప్రకటన గ్రంథములోని మొదటి మూడు ఆధ్యాయములు ఆసియాలోని ఏడు సంఘములను గూర్చి గతములోను, ఆనాటి కాలములోను జరిగిన సంగతులను తెలియజేయును.

A) ప్రకటనలోని ఆసియా, టర్కీ దేశ ప్రాంతమైయున్నది. అది చిన్న ఆసియా,

B) నాడు ఆసియాలో చెప్పబడిన పట్టణములున్నియు నేడు టర్కీ దేశములో యున్నవి

4. ప్రకటనలోని మిగతా 19 ఆధ్యాయములు ఆ పుస్తకము క్రీ॥శ॥96లో వ్రాయబడిన తరువాత భవిష్యత్తులో జరుగబోవు సంగతులను గూర్చి వ్రాయబడినవి.

A) దానిలో యున్నదంతయు ఎక్కువ అలంకారరీతిలో చెప్పబడెను, క్రీ॥శ॥ 96 నాటికి అది భవిష్యత్తు అయ్యుండెను.

B) అయినను ప్రకటన గ్రంథములోనిది ఎంతో కొంత ఇంకా భవిష్యత్తు యున్నది.

**BASIC BIBLE COURSE**

**by Ira Y. Rice Jr**

# సత్యవాక్యమును సరిగ విభజించుట

Rightly Dividing the Word of Truth

## 1వ పాఠము ప్రశ్నాపత్రము

పేరు : .................................. రిఫరెన్సు నెంబరు .........................

అడ్రసు : .................................. మార్కులు : ...............................

.................................. Pin : ....................................

1. దేవునియెదుట యోగ్యునిగా కనబడచుకొనుటకు నిన్ను నీవే జాగ్రత్త పడుమని చెప్పిన లేఖకుడెవరు ?
2. బైబిలులో ఎన్ని పుస్తకములున్నవి ?
3. పాతనిబంధనలో ఎన్ని పుస్తకములున్నవి ?
4. క్రొత్తనిబంధనలో ఎన్ని పుస్తకములున్నవి ?
5. బైబిలు ఎన్ని ముఖ్య విభాగములున్నవి ? అవి యేవి ?
6. పాతనిబంధనలోని రెండు ప్రత్యేక యుగములేవి ?
7. పాతనిబంధనను ఎంత మంది లేఖకులు వ్రాసిరి ?
8. వారు దైవావేశముచే వ్రాసిరా ? (1 పేతరురు 1:21 చదువుము)



9. పాతనిబంధనను వ్రాయుటకు ఎన్ని సంవత్సరములు పట్టినవి ?
10. క్రొత్తనిబంధనను ఎంతమంది లేఖకులు వ్రాసిరి ?
11. పాత క్రొత్తనిబంధనల మధ్య ఎంతకాలము గడిచినది ?
12. క్రొత్తనిబంధన లేఖకులు ఆత్మావేశముచే వ్రాసిరా ? (1కొరింధీ 2:13 చదువుము)
13. క్రొత్తనిబంధన వ్రాయుటకు ఎన్ని సంవత్సరములు పట్టినది ?
14. పాతనిబంధనలో ఎన్ని విభాగములున్నవి ?
15. ఆ విభాగముల పేర్లు వాటిలో ఉన్న పుస్తకములు సంఖ్య వ్రాయుము :

| పేర్లు | పుస్తకములు సంఖ్య |
|---|---|
| .................... | ........................ |
| .................... | ........................ |
| .................... | ........................ |
| .................... | ........................ |

16. క్రొత్తనిబంధనలో ఎన్ని విభాగములున్నవి ?
17. ఆ విభాగములు పేర్లు పుస్తకముల సంఖ్య వ్రాయుము :

| | |
|---|---|
| .................... | ........................ |
| .................... | ........................ |
| .................... | ........................ |
| .................... | ........................ |

18. క్రీస్తు చట్టము ఏ దినమందు అమలులోనికి వచ్చెను
19. దాని బైబిలు రిఫరెన్సు వ్రాయుము
20. బైబిలు దేవుని వాక్యమని నీవు నమ్ముచున్నావా ?